విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 8 ఏప్రిల్ 2026

# పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

- ఆస్తి వల్ల ఎన్నో రక్త సంబంధాలు దూరం అవుతున్నాయి
- ఆస్తి అది మన జీవిత హక్కు.
- వైసిపి ప్రభుత్వ హయంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు.
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు
- ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు ఉచితంగా పంపిణీ



పుట్టపర్తి, ఏప్రిల్ 7 ( అనంత ప్రభ)
మన పెద్దలు సంపాదించిన ఆస్తుల విషయాల్లో ఒకే కుటుంబంలో జన్మించిన సొంత రక్త సంబంధీకులే విబేధాలు తలెత్తి ఇలాంటి సంబంధాలు లేకుండా దూ-రమవుతున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఓడి చెరువు మండలం వీరఓబున పల్లి గ్రామంలో మండల రెవెన్యూ అధికారులు మంగళవారం రైతులకు ఏర్పాటు చేసిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి శ్రీఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ఆస్తి మన జీవిత హక్కు అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల ఎంతో మంది రైతులు భూ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఆ సమస్యలు అలాగే ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం గ్రామాల్లో భూ రీసర్వే నిర్వహించి ప్రభుత్వ రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అన్ని హక్కులతో అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇక గ్రామాల్లో భూమి వివాదాలకు తావు లేకుండా చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే చాలా గ్రామాల్లో భూ రీసర్వేలు నిర్వహించి రైతులకు ఉచితంగా ప్రభుత్వ రాజముద్ర కలిగిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను మంజూరు చేశామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని గ్రామాల్లో సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్ ,తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్దిదారులకు నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని వీటి పరిష్కారం కోసం ప్రభుత్వం భూ రీ సర్వే నిర్వహించి తగిన పరిష్కారాన్ని చూపుతోందన్నారు. ఇంకా మండలాల్లో చుక్కల భూములు ఆన్లైన్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వీటిని కూడా త్వరగా పూర్తిచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి పథకాలను చేపట్టి ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని తెలిపారు. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో గ్రామాల్లో భూ సమస్యలు తావు లేకుండా భూ రీసర్వే నిర్వహించి అన్ని హక్కులతో కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేస్తోందని తెలిపారు. ఇది ఎంతో మంచి అవకాశం ఉంది రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అనంతరం ఓడి చెరువు మండలంలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చర్చి వారి జయచంద్ర మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు రాష్ట్ర డైరెక్టర్ నారపరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో శివప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం కంచి సురేష్ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దళితుల చావుల్లోనూ వివక్షేనా? ....



అనంతపురం, ఏప్రిల్ 7 ( అనంత ప్రభ)
అనంతపురం గిరిజన భవనంలో ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాదిగల చైతన్య సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసిన దాసరి సువర్ణ రాజు చేశారు...
ఈ సందర్భంగా దాసరి సువర్ణ రాజు గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హత్యలను ఒకే దృష్టితో చూడకుండా, కులాన్ని బట్టి న్యాయం చేస్తూ దళితుల పట్ల వివక్ష చూపుతోంది. అగ్రకులాల వారు చనిపోతే పరిగెత్తుకెళ్లి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, ఐదు ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం ప్రకటిస్తున్న ప్రభుత్వం.. దళితులు హత్యకు గురైతే మాత్రం చట్టప్రకారం వచ్చే అరకొర సహాయానికే పరిమితం చేస్తూ చేతులు దులుపుకుంటోంది. అగ్రకులాల ప్రాణాలకు ఒక రేటు, దళితుల ప్రాణాలకు మరో రేటా? చావుల్లో కూడా ఈ వివక్ష ఏంటి? ఇది ఎంతమాత్రం సమంజసం కాదు అని అన్నారు. టి.ఎం. రమేష్ మాదిగ కుటుంబానికి కూడా అగ్రకులాలకు ఇచ్చినట్లే తక్షణమే ఒక కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. ఆ కుటుంబానికి ఐదు ఎకరాల భూమిని కేటాయించాలి మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. నిందితులను కఠినంగా శిక్షించేందుకు తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరిపించాలి. రాష్ట్రంలో మాదిగలు, దళితులపై జరుగుతున్న వరుస దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. వెంటనే ముఖ్యమంత్రి గారు మరియు హోమ్ మంత్రి గారితో మాట్లాడి, ప్రభుత్వ వివక్షను ఎండగట్టి బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూడాలి. అగ్రకులాలతో సమానంగా టి.ఎం. రమేష్ కుటుంబానికి న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏపీ ఎమ్మార్పీఎస్ ప్రతినిధి బృందం హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఏపీ.ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నేచిరంజీవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, రాష్ట్ర అధికార ప్రతినిధి మెచ్చిరి జయప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగా రామాంజనేయులు, యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్, జిల్లా అధ్యక్షులు బండారు కుల్లాయప్ప, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల ఏసన్న, రాష్ట్ర కార్యదర్శి తాడపత్రి శివుడు, రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి బండి మహేష్, మహిళా అధ్యక్షురాలు రత్నమ్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి బాల నాగేంద్ర, యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి చంద్రశేఖర్ సోషల్ మీడియా ఇంచార్జ్ మారుతి, జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణ, రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు ఎం రమేష్ మండల మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పెద్దిరాజు, జయరాం బండారు మారుతి, లోలురు నీలకంఠ తదితరులు పాల్గొన్నారు

## "ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహణ"



అనంతపురం, ఏప్రిల్ 7 (అనంత ప్రభ)
అనంతపురంలోని రామ్‌నగర్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన "ప్రజాదర్బార్" కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ఆర్థిక ఢ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు తమ సమస్యలను మంత్రివర్యులకు తెలియజేశా-రు. మంత్రి స్వయంగా వారి సమస్యలను శ్రద్ధగా విని వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ గారు మాట్లాడుతూ, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి మరియు సంక్షేమం రెండూ సమానంగా ముఖ్యమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస-్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రివర్యులు పేర్కొన్నారు

## ఆంధ్రజ్యోతి విలేఖరి రవికుమార్ మరణం చాలా బాధాకరం
## రవి కుమార్ కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం



అనంతపురం, ఏప్రిల్ 7 ( అనంత ప్రభ)
అనంతపురం నగరానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి రవికుమార్ మరణం బాధాకరమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రవికుమార్ మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి సోమవారం సాయంత్రం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకుడు రేపటి రామాంజనేయులు, టిడిపి నాయకులుతో కలిసి రవికుమార్ ఇంటికి వెళ్లారు. అక్కడ రవికుమార్ భార్యను ఓదార్చారు. చిన్న వయసులోనే రవికుమార్ అనారోగ్యానికి గురి కావడం, ఆ తర్వాత మ-రణించిన పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో రవికుమార్ కుటుంబ పరిస్థితి తెలుసుకున్నారు. ఇల్లు కూలిపోయే దశలో ఉందని... అలాగే ఆయనకు నలుగురు పిల్లలు ఉన్నట్లు తెలియజేశా-రు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం తరఫున ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పిల్లల చదువుల విషయంలో కూడా తమ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. అధైర్య పడవద్దని అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. చిన్న వయసులోనే రవికుమార్ మరణించడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. జర్నలిస్టు సోదరులు విధి నిర్వహణలో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని... ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది మరియు వివిధ కళాశాల విద్యార్థులతో కలిపి సమావేశం





అనంతపురం, ఏప్రిల్ 7 ( అనంత ప్రభ)
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమావేశ భవనం నందు వైద్య సిబ్బంది మరియు వివిధ కళాశాల విద్యార్థులతో కలిపి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సెల్ అథారిటీ సెక్రెటరీ రాజశేఖర్, వైద్య ఆరోగ్యశాఖ జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టీ బి అధికారి డాక్టర్ జయలక్ష్మి, జిల్లా సర్వేలెన్సు అధికారి డాక్టర్ సురేంద్ర రెడ్డి, మాస్ మీడియా అధికారి నాగరాజు, పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ సెక్రెటరీ రాజశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కుగా భావింపబడినదని ఆరోగ్యకరమైన జీవితం ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని ప్రాథమిక దశలోనే వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలని ఇందుకు వైద్య సిబ్బంది తగువిధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. శాస్త్రీయ బద్ధంగా ప్రతి జబ్బును గుర్తించి చికిత్సలు పొందాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని దీని ఉద్దేశం ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా చేయడం ప్రతి వ్యాధి పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ వ్యాధుల యొక్క నివారణ వాటి చికిత్సలు గురించి ప్రభుత్వం అందించేటువంటి వైద్య సదుపాయాలు అన్నింటిని ప్రజలకు తెలియజేయడం జరుగుతున్నదని మన వైద్య ఆరోగ్య శాఖలో ఉన్నటువంటి సిబ్బంది ఎప్పటికప్పుడు ఆరోగ్య సమస్యల పట్ల జబ్బుల పట్ల వాటి నివారణ మరియు చికిత్సల పట్ల అవగాహన పెంపొందించుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ఇదే సందర్భంలో మాస్ మీడియా అధికారి నాగ రాజు మాట్లాడుతూ "" విజ్ఞానానికి అండగా నిలుద్దాం ఆరోగ్యం కోసం కలిసి పని చేద్దాం"" అను నినాదంతో ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం అనుసరించడం జరుగుతున్నదని, దీని ఉద్దేశం ఆరోగ్యం పై ప్రజల్లో ఉన్నటువంటి మూడవ విశ్వాసాలు, అపోహాలు అనుమానాలు అశాస్త్రీయ బద్ధమైన చికిత్స విధానాలు రూపుమాపి శాస్త్రీయబద్ధమైన చికిత్సలు పొందాలని ఇందుకోసం ప్రజలను చైతన్యవంతం చేయాలని భావించడం జరిగింది . కావున ప్రతి ఒక్కరూ శాస్త్రీయబద్ధమైన వైద్య చికిత్సలు పొందాలని తద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప మాస్ మీడియా అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, పారామెడికల్ అధికారి నాగన్న, ఇతర వైద్య సిబ్బంది వివిధ నర్సింగ్ కళాశాలల నర్సింగ్ విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నిధుల వాడకంలో పారదర్శకత, సద్వినియోగం కనిపించాలి
## బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన




అనంతపురం, ఏప్రిల్ 7 ( అనంత ప్రభ)
ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. మనకు బడ్జెట్ లో తగిన కేటాయింపులు జరుగుతున్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని.. అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన బడ్జెట్ ఔట్ రీచ్ 2026-2027 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జశ్వంత్ రావు, వైద్యం, విద్య, మెప్మా, ఐసీడీఎస్, రెవెన్యూ, డిఆర్డిఏతో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది నియోజకవర్గానికి నిధుల కేటాయింపుల గురించి ఎమ్మెల్యే వివరించారు. అనంతపురం అర్బన్ నియోజరవర్గంలోని ప్రధాన శాఖలకు మొత్తం రూ.475 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. ఇందులో సింహభాగం ఆరోగ్య శాఖకు 210 కోట్లు ఉందన్నారు. అనంతపురం జిల్లా మొత్తం స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం 11.3% వాటాను అందిస్తోందన్నారు. ఇందులో రియల్ ఎస్టేట్, వ్యాపార రంగాలు ప్రధాన శక్తులుగా ఉన్నాయని చెప్పారు. విద్య: 25 కోట్లు, మహిళలు మరియు సీనియర్ సిటిజన్లు 21 కోట్లు, వ్యవసాయానికి 16 కోట్లు, పురపాలక పరిపాలనకు 5 కోట్లు కేటాయించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం 117 కోట్లు, తల్లికి వందనంకి 39 కోట్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లకు 21 కోట్లు, స్త్రీ శక్తికి 2 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవకు 2కోట్లు, అన్నదాత సుఖీభవకు కోటి రూపాయలు చొప్పున కేటాయించినట్టు తెలిపారు. ఓ వైపు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే సంక్షేమానికి కూడా అంతే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇలాంటి సమ-యంలో మనం ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాఖల వారికి సరైన ప్రణాళిక ఉండాలన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరింత శ్రమించి మనం పని చేయాల్సి ఉందన్నారు. కష్టకాలంలో కూడా నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇస్తూ..నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌కు టిడిపి నేతల సన్మానం



యాడికి, ఏప్రిల్ 7 (అనంత ప్రభ)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటనను విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా యాడికి మండలంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ని యాడికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఎలాంటి లోటుపాట్లు లేకుండా సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, టిడిపి సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, నాగ మునిరెడ్డి, రూపునేని రాజశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, మాయకుంట్ల నారాయణస్వామి, సెల్ పాయింట్ చాంద్ బాషా, హాజీ పీరా, ఫైబర్ చందు, ఫిరోజ్ బాషా, మధు ఆచారి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది హాజరై కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు

## శ్రీ వెంకటరమణ స్వామి ఆలయ అభివృద్ధికి విశ్వనాథ్ విరాళం



యాడికి, ఏప్రిల్ 7 ( అనంత ప్రభ)

యాడికి మండలం కమలపాడు పంచాయతీ పరిధిలోని శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి ( శ్రీ కొత్త రాయుని స్వామి ) దేవస్థానం అభివృద్ధి పనులకు స్థానికంగా సహకారం వెల్లువెత్తుతోంది. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించిన యాడికి మండల కేంద్రానికి చెందిన విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ సామాజిక సేవాభావంతో ముందుకొచ్చి రూ.11,116ను దేవస్థాన అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఆలయ అభివృద్ధి దేవుడి సేవగా భావించి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ సభ్యులు విశ్వనాథ్ సేవాభావాన్ని అభినందించారు

## పెనుకొండలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి వినతి



పెనుకొండ, ఏప్రిల్ 7 (అనంత ప్రభ)

పెనుకొండ పట్టణంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సేవల సంఘం ప్రతినిధులు గౌరవ రాష్ట్ర చేనేత, జౌళి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు లిశ్రీమతి సవితలి గారిని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పెనుకొండ తహసీల్దార్ శ్రీమతి స్వాతి, సి.ఎస్.డి.టి శ్రీమతి ప్రభావతి, పెనుకొండ ఎం.ఆర్.ఐ షేక్ షా వలి మరియు వి.ఆర్.ఓలు మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం ఉన్న కార్యాలయ భవన పరిస్థితులను వివరించి, సిబ్బందికి మరియు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా కొత్త భవనాన్ని మంజూరు చేయాలని వారు కోరారు.

దీనిపై గౌరవ మంత్రి గారు సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోనే తొలి 'భర్తన్ బ్యాంక్' ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



గుడిబండ, ఏప్రిల్ 7 (అనంత ప్రభ)

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్రీ శ్యామ్ ప్రసాద్ ఐఏఎస్ గారు మంగళవారం గుడిబండ మండలం కరికెర గ్రామంలో పర్యటించారు. గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లాలోనే మొదటిసారిగా కరికెరలో ఏర్పాటు చేసిన 'భర్తన్ బ్యాంక్' (స్టీల్ సామాన్ల బ్యాంకు) ను కలెక్టర్ గారు ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో కలెక్టర్ గారు మాట్లాడుతూ.. "కరికెర మహిళల ఐక్యత, పనితీరు జిల్లాకే ఆదర్శం. ప్రతి కుటుంబం ఒకటి కంటే ఎక్కువ జీవనోపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా ఎదగడం సంతోషకరం. ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చేందుకు ఈ భర్తన్ బ్యాంక్ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి" అని పిలుపునిచ్చారు.సమావేశంలో సంఘ సభ్యులందరూ ఒకే రకమైన యూనిఫాంతో హాజరై తమ ఐక్యతను చాటారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పీడీ నరసయ్య, డిపిఓ సమత, జెడ్పీ అదనపు సీఈఓ వెంకటసుబ్బయ్య, ఇతర జిల్లా, మండల అధికారులు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## నేడు కమ్మూరులో భూముల రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్



కూడేరు, ఏప్రిల్ 7 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామం నందు గత నెల రోజులుగా రీసర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేయబడుతున్నారు. అందులో భాగంగా బుధవారం 8-4-2026 తేదీన ఈ సర్వే నంబర్ల కు 88,89,90,91,92,93,95 సర్వే టీం హాజరు అయి రీసర్వే గ్రౌండ్ ట్రూతింగ్ నిర్వహిస్తా ఉన్నట్లు రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్ తెలిపారు. కావున ఈ సర్వే నంబర్లకు సంబంధించిన రైతులు వారి పొలాల వద్దకు వచ్చి హద్దులు చూపించవలసినదిగా కోరడమైనది.రైతులు అందరు పొలం వద్దకు వచ్చినప్పుడు గ్రామ సర్వే టీమ్ కు కచ్చితంగా ఈ క్రింది డాక్యుమెంట్స్ అంద చేయాలి.పట్టాదారు పాసుపుస్తకాలు నకలు, అసైన్మెంట్ డీ. పట్టా నకలు, భూమికి సంభందించి ఏవైనా రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకులు, మీ ఫోటో, ఫోటోలు,మీ ఆధార్ కార్డు,మీ ఫోన్ నెంబర్ ,మీ కుల ధ్రువీకరణ నకలు, ఒకవేళ మీ భూమి చుక్కలు భూమీ ఐ ఉండి గతంలో ఎన్ ఓ సి వచ్చి ఉంటే వాటి నకలు, ఎన్ ఓ సి రాకుంటే ఆర్ హెచ్ కాఫీ,ఈసీ 1956 నుండీ 2025 రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకలు కచ్చితంగా ఇవ్వాలి.ఒకవేళ పట్టాదారు మరణించిన, వారి యొక్క మరణ దృవీకరణ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అందజేయాల్సి ఉంటుంది రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్ తెలిపారు.

## ఆశా కార్యకర్తలకు సూచనలు యాడికిలో ఆరోగ్య దినోత్సవ ర్యాలీ






యాడికి, ఏప్రిల్ 7 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి ఓబుల్ ఆదేశాల మేరకు రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి తాడిపత్రి మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు హాజరై ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. వేసవికాలం నేపథ్యంలో ప్రజల్లో వడదెబ్బ ప్రమాదం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఆశా కార్యకర్త తప్పనిసరిగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు తమ వద్ద ఉంచుకోవాలని, గ్రామాల్లో ప్రజలకు తాగునీటి వినియోగం, నీడలో విశ్రాంతి, తగిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేష్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తాడిపత్రి మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిహెచ్ఓ జుబేదా, మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, రాయలచెరువు పిహెచ్ఎన్ గంగాదేవి, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, మేల్ హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళలతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి, శ్రీమతి ఉషశ్రీ చరణ్



హిందూపురం, ఏప్రిల్ 7 ( అనంత ప్రభ)

హిందూపురం పట్టణంలోని సరిగమ ఫంక్షన్ హాల్ నందు శ్రీ సత్య సాయి జిల్లా సంబంధించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ గారు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, జోనల్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయమనోహరీ గారు,హిందూపురం సమన్వయకర్త దీపికా గారు, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ గారు,మహిళా రాష్ట్ర కార్యదర్శి మధుమతి, శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు నాగమణి..

ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా చెందిన వివిధ హోదాల మహిళా నాయకులు, పలు నియోజకవర్గాల మహిళా అధ్యక్షులు, పలు మండలాల మహిళా అధ్యక్షులు, మరియు మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## భాష్యం విద్యార్థుల ఘన విజయం నాసో లెవెల్-2లో ముగ్గురు ప్రతిభా ప్రదర్శన



ఆదోని, ఏప్రిల్ 7 (అనంత ప్రభ)

ఆదోని భాష్యం పాఠశాలలో నేషనల్ అస్ట్రోనమీ సైన్స్ ఒలింపియాడ్పోటీ పరీక్ష నిర్వహించబడింది. ఈ పరీక్షలో పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి లెవెల్-2కు ఎంపిక కావడం విశేషం.లెవెల్-2కు ఎంపికైన విద్యార్థులు:పని రాజు -- 6వ తరగతి మహమ్మద్ జవాద్ -- 9వ తరగతి ఉదయ్ కుమార్ -- 9వ తరగతి ఈ ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేషనల్ అస్ట్రోనమీ సైన్స్ ఒలింపియాడ్ వంటి కఠినమైన పరీక్షలో లెవెల్-2కు చేరడం గొప్ప విషయం అని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భాష్యం మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని తెలిపారు.

తదనంతరం ఎమ్మెల్యేకు పూలమాలలు, శాలువాలతో సన్మానం చేశారు.

పాఠశాల ప్రిన్సిపాల్ రవి ప్రకాష్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు ఏ విజయాన్నైనా సాధించగలరని, వారి లో నమ్మకం పెంపొందించడం ముఖ్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అంజి, హెచ్ఎం మహేశ్వరి, కాంపిటీటివ్ ఇన్‌చార్జ్ నాగరాజ్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మోసపోయి బీజేపీలోకి... తిరిగి వైఎస్సార్‌సిపిలో చేరిక



ఆదోని, ఏప్రిల్ 7 (అనంత ప్రభ)

మండలంలోని గోనబావి గ్రామానికి చెందిన కొంతమంది నాయకులను ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి హైదరాబాద్‌కు తీసుకెళ్లి మాయమాటలతో బీజేపీ పార్టీలో చేర్పించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై తాము మోసపోయినట్లు బాధితులు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదోని నియోజకవర్గ ఇన్చార్జి సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వారు తిరిగి వైఎస్సార్‌సిపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బి. రాముడు, కేశన్న, చిన్న కాసిం, పెద్ద కాసిం, పెద్ద బంగారప్పతో పాటు మొత్తం 7 కుటుంబాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి ప్రసాద్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. తమపై ఎలాంటి అభ్యంతరం లేకుండా మళ్లీ పార్టీలో చేర్చుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వారి చేరికతో పార్టీకి మరింత బలం చేకూరిందని నాయకులు పేర్కొన్నారు.

## శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న ఫార్మర్ సర్పంచ్ మోనాలిసా



వజ్రకరూరు, ఏప్రిల్ 7 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక దైవంగా వెలసిన శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని మంగళవారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో వజ్రకరూరు స్థానిక మేజర్ గ్రామపంచాయతీ ఫార్మర్ సర్పంచ్ మోనాలిసా దంపతులు పాల్గొని రథోత్సవానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం రథాన్ని లాగి స్వామివారి దర్శించుకొని మ్రొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దేవాదాయ శాఖ, మరియు ఆలయ ప్రధాన అర్చకులు ఫార్మర్ సర్పంచ్ మోనలిసా దంపతులు సన్మానించి ఆశీర్వదించారు.

## బిజెపి పార్టీలో చేరిన తిమ్మాపురం ఎస్సీ కాలనీవాసులు



- దళిత సామాజిక వర్గం బిజెపి వైపు చూస్తుంది
- సాదరంగా ఆహ్వానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనుకొండ్ల రాజేష్

కూడేరు, ఏప్రిల్ 7 (అనంత ప్రభ)

కూడేరు మండలం తిమ్మాపురం పంచాయతీ మా సొంత గ్రామం కరుట్లపల్లి లో ఎస్సీ కాలనీ నుంచి దళితులు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు జే.మలోబులు శివ ఆధ్వర్యంలో బిజెపిలో పార్టీ లో చేరడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ వారిని సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యంగా డబ్బు కార్మికులు కూడా బీజేపీ పార్టీలో చేయడం జరిగింది.బిజెపి జిల్లా అధ్యక్షులు కొనుకొండ రాజేష్ ప్రతి ఒక్కరికి బిజెపి కండువా వేసి సాధారంగా ఆహ్వానించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమాన్ని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఆఫీస్ సెక్రటరీ

కృష్ణమూర్తి గారు మరియు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు జరిపోతుల సూరి గారు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

## చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ -- కూటమి ప్రభుత్వ నిర్ణయానికి హర్షం




ఆదోని, ఏప్రిల్ 7 ( అనంత ప్రభ)

ఆదోనిలో చేనేత కార్మికులు గ్రామసభ నిర్వహించి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ నిర్ణయాన్ని స్వాగతించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పాల్గొన్నారు.

చైర్మన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కేంద్ర సహకారంతో చేనేత కార్మికుల ఆర్థిక భారం తగ్గించేందుకు 2026 ఏప్రిల్ 1 నుంచి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు తెలిపారు.

ఈ నిర్ణయంతో ఆనందించిన కార్మికులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.









## లేత కొబ్బరితో.. మతిపోగొట్టే అందం మీ సొంతం..!



వేసవికాలంలో బెస్ట్ రిఫ్రెష్‌మెంట్ డ్రింక్ కొబ్బరి నీళ్లు. కొబ్బరి నీళ్లు తాగిన తర్వాత.. లోపల ఉండే లేత కొబ్బరి గుంజు చాలామంది ఇష్టంగా తింటూ ఉంటారు. లేత కొబ్బరిలోని పోషకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. లేత కొబ్బరి ఆరోగ్యానికే కాదు, సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. దీనిలోని పోషకాలు చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. లేక కొబ్బరిని మీ బ్యూటీ కేర్‌లో ఎలా యాడ్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

### చర్మానికి తేమనందిస్తుంది..

లేత కొబ్బరి చర్మానికి అద్భుతమైన మాయిశ్చరైజర్. దీనిలో ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇవి చర్మంలోని తేమను లాక్ చేయడానికి సహాయపడతాయి. లేత కొబ్బరి చర్మాన్ని మృదువుగా, హైడ్రేట్‌గా ఉంచుతుంది.

### యాంటీ ఏజింగ్ గుణాలు..

లేత కొబ్బరిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా అడ్డుకుంటాయి. ముఖంపై ముడతలు, గీతలను తొలగించి.. యవ్వనంగా కనిపించేలా చేస్తాయి.

### చర్మాన్ని శాంతపరుస్తుంది..

లేత కొబ్బరిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది చర్మంపై చికాకుగా ఉంటే.. దాన్ని శాంతపరుస్తుంది. మొటిమలు, దద్దుర్లు, మంటను తగ్గిస్తుంది. మొటిమల వల్ల కలిగే నొప్పి, చికాకును తగ్గిస్తుంది.

### చర్మ సమస్యలకు చెక్..

లేత కొబ్బరిలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు మెండుగా ఉంటాయి. ఇవి బ్యాక్టీరియా, ఫంగస్ వల్ల కలిగే చర్మ సమస్యలను చికిత్స చేయడంలో సహాయపడతాయి. . ఇది చర్మంపై హానికరమైన సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధిస్తుంది.

### జుట్టు ఎదుగుదలను ప్రోత్సహిస్తుంది..

లేత కొబ్బరిలో విటమిన్లు, మినరల్స్ మెండుగా ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి సహాయపడతాయి. హెయిర్ ఫోలికల్స్‌కు పోషణనిస్తుంది, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

### పట్టులాంటి జుట్టు..

లేత కొబ్బరిలోని పోషకాలు జుట్టును మృదువుగా, మెరిసేలా చేస్తాయి. ఇది జుట్టు చిట్లడాన్ని, డ్రై హెయిర్‌ను నివారిస్తుంది.

### చుండ్రును నియంత్రిస్తుంది..

లేత కొబ్బరిలో యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి ఫంగస్ కారణంగా ఎదురయ్యే చుండ్రు సమస్యను నియంత్రిస్తుంది.

## కొవ్వుని కరిగించే కాఫీలు- ఓసారి ట్రై చేసి

ఈ వేసవిలో చల్లగా ఉండే పానీయాల వెంట పడుతూ ఉంటారు. రుచికరమైన కోల్డ్ కాఫీ సీమ చేస్తూ పని చేసుకుంటుంటే అద్భుతంగా ఉంటుంది. కానీ కోల్డ్ కాఫీ రుచి మాత్రమే కాదు బరువుని కూడా ఇస్తుంది. ఎందుకంటే ఇది కేలరీలు అధికం. బరువు తగ్గాలి, చల్లగా ఉండాలంటే ఈ వెరైటీ కాఫీలు ట్రై చేసి చూడండి. సంథింగ్ స్పెషల్ కావాలనుకునే వారికి ఈ కాఫీలు ఉత్తమ ఎంపిక. ఇవి తాగారంటే బరువు పెరుగుతారనే ఆలోచన భయం ఉండదు. పైగా చల్లని పానీయాలు ఆరోగ్యాన్ని ఇస్తాయి. శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.

### కోల్డ్ బ్రూ

కోల్డ్ బ్రూయింగ్ అనేది కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత నీటిలో 20 గంటల కంటే ఎక్కువ సేపు ఉంచి కాఫీని తయారు చేసే పద్ధతి. ఈ బ్రూయింగ్ పద్ధతికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఇంట్లో ఈ కాఫీని తయారుచేయడానికి చాలా సులభమైన పద్ధతి ఒకటుంటుంది. దీన్ని తయారు చేసుకోవడం చాలా సులభం. ఎటువంటి పరికరాలు అవసరం లేదు. మీరు చేయాల్సిందల్లా 1:12 నిష్పత్తిలో రాత్రిపూట నీటిలో కాఫీ గింజలు నానబెట్టుకోవాలి. అంటే ఒక కేజీ కాఫీ పొడి తీసుకుని అందులో 12 లీటర్ల నీటిని పోసుకోవాలి. ఇలా చేసిన దాన్ని 7-8 రోజుల పాటు రిఫ్రిజిరేటర్ లో స్టోర్ చేసుకోవచ్చు. ఈ కాఫీ తియ్యగా ఉండాలనుకుంటే దానికి కొన్ని సిట్రిక్ రుచులు, స్వీటేనర్లు కూడా జోడించుకోవచ్చు.

### దాల్చిన చెక్క కాఫీ

దాల్చిన చెక్కతో టీ చేసుకుంటే చాలా మంచిది. మధుమేహులకు ఇది చక్కని ఎంపిక. ఇప్పుడు అలాగే దాల్చిన చెక్క కాఫీ చేసుకోవచ్చు. ఒక కప్పు బ్లాక్ కాఫీలో చిటికెడు దాల్చిన చెక్క కలిపేయండి. అది మీ కొవ్వుని కాల్చేస్తుంది. జీవక్రియ రేటుని పెంచుతుంది. దాల్చిన చెక్కలోని కెఫీన్, యాంటీ ఆక్సిడెంట్ల కలయిక బరువు తగ్గింపు ప్రక్రియని వేగవంతం చేయడంతో సహాయపడుతుంది.

### ఐస్డ్ ఆమెరికానో

ఇంట్లో సింపుల్ గా చేసుకోగలిగే అద్భుతమైన కాఫీల్లో ఇది ఒకటి. ఒక గ్లాసు నీళ్ళు తీసుకుని



అందులో ఐస్, కొంచెం నీళ్ళు కలపాలి. అందులో ఎస్ప్రెస్సో డబుల్ షాట్ వేసుకోవాలి. ఇందులో తక్కువ కొవ్వు ఉన్న బాదం పాలు, స్వీటేనర్ ను జోడించుకుని తాగొచ్చు.

### నిమ్మకాయ కాఫీ

ఒక కప్పు కాఫీలో నిమ్మరసం, దాల్చిన చెక్క వేసుకుంటే నిమ్మకాయ కాఫీ రెడీ అయిపోతుంది. ఇది కొవ్వుని కాల్చే ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. ఈ పానీయం జీవక్రియ రేటుని పెంచుతుంది. శరీరం నుంచి విష వ్యర్థాలని బయటకి పంపద్యంలో సహాయపడుతుంది.

### పాలు ఆధారిత ఐస్డ్ లాట్

ఐస్డ్ లాట్ అనేది వేసవిలో సరేరాన్ని చల్లబరిచే ఎస్ప్రెస్సో పానీయం. తక్కువ కొవ్వు పాలు, ఎస్ప్రెస్సో కలిపో తయారు చేస్తారు. 45 ఎంఎల్ ఎస్ప్రెస్సో, 150 ఎంఎల్ తక్కువ కొవ్వు పాలు, 70 గ్రాముల ఐస్ క్యూబ్స్ ఇందులో వేసుకోవాలి. గ్లాసులో ఐస్ ముక్కలు వేసుకుని దాని మీద చల్లటి పాలు పోసుకోవాలి. డబుల్ షాట్ ఎస్ప్రెస్సో ని కొద్ది కొద్దిగా వేసుకుని బాగా కలుపుకోవాలి. అంతే ఎంతో టేస్టీ ఐస్డ్ లాట్ కాఫీ రెడీ అయిపోతుంది. ఇందులో కాస్త స్టెవియా జోడించుకోవచ్చు. ఇందులో మంచి ట్విస్ట్ కోసం వెనీలా, కారామెల్, హాజెల్ నట వంటి రుచులు కూడా జోడించుకోవచ్చు.

## ఒత్తిడి తగ్గించుకోవాలా? మాగిన అరటిపండు తినేయండి - ఇంకా లాభాలెన్నో!



ఎల్లో కలర్ లో నిగనిగలాడుతూ ఉంటేనే కొంతమంది అరటి పండ్లు తింటారు. వాటి మీద ఏ కొంచెం మచ్చ కనిపించినా, పండిపోయినా తినకుండా పక్కన పడేస్తారు. మాగిన అరటి పండు తినాలంటే చాలా మందికి అసలు నచ్చదు. వాసన, రంగు చాలా వేరుగా ఉంటుంది. కానీ మాగిన అరటి పండు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పండులో విటమిన్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఉన్నాయి. బాగా పండిన అరటి పండులో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాదు బాగా పండిన అరటిపండులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అనేక వ్యాధుల నుంచి బయటపడేందుకు ఇవి సహాయపడతాయి.

### కణాలు దెబ్బతినకుండా నిరోధిస్తుంది

### జీర్ణం సులభం

మాగిన అరటి పండులో ఉండే స్టార్చ్ ఫ్రీ షుగర్ గా మార్చబడుతుంది. దీని వల్ల సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి కూడా అందుతుంది. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవాళ్ళు పండిన అరటిపండ్లు ఎక్కువగా తీసుకోవాలి.

### గుండెకి మేలు

అతిగా పండిన అరటిపండ్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇవి తింటే కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

### గుండె మంట తగ్గిస్తుంది

ఇవి తింటే గుండెల్లో మంట సమస్యను అధిగమించవచ్చు. నిజానికి ఇవి యాంటాసిడ్ గా పని చేస్తాయి. ఇందులో ఉండే గుణాలు పొట్ట లోపలి పొరను హానికరమైన యాసిడ్స్ నుంచి రక్షిస్తాయి. ఇవి తింటే ఎసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

### క్యాన్సర్ ని నివారిస్తుంది

బాగా పండిన అరటి పండ్ల తొక్కపై ప్రత్యేక రకమైన పదార్థం ఏర్పడుతుంది. దీన్ని ట్యూమర్ నెక్రోసిస్ ఫ్యాక్టర్ అంటారు. ఇది క్యాన్సర్, ఇతర అసాధారణ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది.

### కండరాల నొప్పి తగ్గిస్తుంది

కండరాల నొప్పితో బాధపడుతుంటే మీకు పండిన అరటిపండు చక్కగా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో పొటాషియం ఉంటుంది. ఇది కండరాల నొప్పి, తిమ్మిరి నుంచి ఉపశమనం పొండటంలో సహాయపడుతుంది.

### ఎన్ని తినాలి?

అరటిపండ్లలో అధికంగా ఫైబర్ ఉంటుంది. వీటిని అతిగా తింటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఎక్కువగా తింటే పళ్ళు పుచ్చిపోతాయి. నిద్ర ఎక్కువగా ఉంటుంది. మైగ్రేన్ ఉన్న వాళ్ళు రోజుకి ఒకటికి మించి తింటే ఇతర సమస్యలకు దారితీస్తుంది. అందుకే రోజుకి రెండుకు మించి అరటిపండ్లు తినకుండా ఉండటమే మంచిది. ఇది తిన్న తర్వాత గోరు వెచ్చని నీటిని తాగితే జలుబు, దగ్గు వంటివి రాకుండా ఉంటుంది.

## అతిగా ఆకలి వేస్తుందా? అందుకు ఈ ఐదు సమస్యలే కారణం

ఆకలిగా అనిపించడం సహజం. కానీ తిన్న తర్వాత కూడా ఇంకా ఆకలిగా ఉంటే ఇది ఆలోచించాల్సిన విషయమే. ఎందుకంటే ఆకలిగా అనిపిస్తూనే ఉంటే తలనొప్పి, చిరాకు, దృష్టిని కోల్పోవడం వంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. చాలా సార్లు విపరీతమైన ఆకలిగా ఉన్నప్పుడు అతిగా తినేస్తారు. దీని వల్ల బరువు పెరగడం, ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులుని తెచ్చి పెడుతుంది. మీరు కూడా అతిగా ఆకలి సమస్యలు ఎదుర్కొంటున్నారా? అయితే అందుకు ఈ ఐదు ప్రమాదకరమైన సమస్యలే కారణం కావొచ్చని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి కొనసాగించడానికి ఆకలి ఉండాలి. అతిగా తినడం, ఆకలిగా ఉండటం రెంటింటిని సమతుల్యం చేయడానికి సరైన పద్ధతులు పాటించాలని వైద్యులు అంటున్నారు. అసలు తరచుగా ఆకలి వేయడానికి గల కారణాలు ముందు తెలుసుకోవాలి. అవేంటంటే...

### తగినంత ప్రోటీన్ లేకపోవడం

మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ కీలక పాత్ర పోషిస్తాయి. ఎక్కువ సేపు పొట్ట నిండుగా ఉంచుతాయి. ఆకలిని పరిమితం చేస్తాయి. పొట్ట నిండుగా ఉందని సూచించే హార్మోన్ల ఉత్పత్తిని పెంచడం ద్వారా పని చేస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం 12 వారాల పాటు ప్రోటీన్ తీసుకున్న వారిలో అర్థరాత్రి అల్పాహారం తినకుండా 50 శాతం తగ్గించిందని తేలింది. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మాంసం, గుడ్లు, చేపలు, పాలు, పాల ఉత్పత్తులు, చిక్కుళ్ళు, విత్తనాలు, తృణధాన్యాలు వంటి ప్రోటీన్ రిచ్ ఫుడ్స్ తినాలని సిఫార్సు చేస్తున్నారు.

### తక్కువ ఫైబర్

శరీరంలోని ముఖ్యమైన అవయవాల సాధారణ పనితీరుకి ఫైబర్ తీసుకోవడం చాలా ముఖ్యం. తగినంత ఫైబర్ తీసుకోకపోతే దీర్ఘకాలికంగా జీర్ణక్రియలో ఇబ్బందులు ఎదురవుతాయి. దీన్ని అధిగమించాలంటే పండ్లు, కూరగాయలు, గింజలు, విత్తనాలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు వంటి అధిక ఫైబర్ ఆహారాలను తీసుకోవాలి. ఇవి ఆకలిని తగ్గించడంలో సహాయపడతాయి. పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉంచి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. ఫైబర్ తో కూడిన ఆహారం ఆకలిని తగ్గించే హార్మోన్లను విడుదల చేస్తుంది. షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది.

### తగినంత నిద్రలేకపోవడం

ఆరోగ్యానికి నిద్ర చాలా ముఖ్యం, నిద్రలేమి అనేక వ్యాధులకు ప్రధాన కారణం. మెదడు, రోగనిరోధక వ్యవస్థ పనితీరుని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అప్పుడే గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి అనేక దీర్ఘకలిక్ అనారోగ్యాలు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. సరిగా నిద్రపోకపోతే శరీరం గ్రేలిన్ అనే ఆకలిని పెంచే హార్మోన్ ని విడుదల చేస్తుంది. గ్రేలిన్ స్థాయిలు ఎంత ఎక్కువగా ఉంటే అంత ఆకలిగా ఉంటారు. తగినంత నిద్ర ఉండటం వల్ల సంపూర్ణ భావన కలిగించే మరొక హార్మోన్ లెప్టిన్ సరిపడా ఉండేలా చేస్తుంది.

### నీళ్ళు తాగకపోవడం

హైడ్రేషన్ గా ఉండటం చాల ఆముఖ్యం. మెదడు, గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. నీరు సరిగా తాగకపోతే శరీరంలోని శక్తి అంతా హరించేస్తుంది. అలసటగా అనిపిస్తుంది. నీరు తాగకపోతే తరచుగా ఆకలిగా అనిపిస్తుంది. దాహంగా అనిపించినా కాకపోయినా తప్పనిసరిగా 6-8 గ్లాసుల నీటిని తాగాలి.

### ప్రాసెస్ చేసిన పిండి పదార్థాలు తినడం



బయట తినడానికి ఇష్టపడే వాళ్ళు తమ ఆరోగ్యం విషయంలో అనేక సమస్యలు ఎదుర్కోవాలి. ప్రాసెస్ చేసిన్ ఆహారాల్లో ఖనిజాలు, పోషకాలు ఉండవు. రొట్టె, పాస్తా వంటి వాటికి ఉపయోగించే తెల్లటి పిండిలో పోషకాలు శూన్యం. ఫైబర్ లేకపోవడం వల్ల శరీరం వాటిని త్వరగా జీర్ణం చేస్తుంది. ఫలితంగా ఆకలిగా అనిపిస్తుంది.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.



# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com